# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 08.09.2019 (ఆదివారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXX /71/2019 తేది: 03.09.2019

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 25-33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 23-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

### వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

- వర్షాల వలన వర్షాధార పంటలలో నిలిచిన వర్షపు నీటిని తీసివేయాలి.
- రాబోవు ఐదు రోజులలో వర్షపాత సూచనలున్నందున వర్షాలు కురిసిన తరువాత వర్షాధార పంటలలో పైపాటు ఎరువులను వేసుకోవాలి.

### ప్రత్తి

- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 60 రోజుల పైరుకు పూయవలెను.
- ప్రత్తిలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.2 గ్రా. థయోమిథాక్సామ్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు గమనించినచో నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**సోయాచిక్కుడు**

- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోర్‌పైరిఫాస్ లేదా 1 మి.లీ. నోవల్‌యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో రసం పీల్చే పురుగులు, పచ్చదోమ మరియు తెల్లదోమ నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 08.09.2019 (Till Sunday morning)**

**BulletinNo.XXX/71/2019** **Dt:03.09.2019**

During last three days light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 25-33$^0$C and 18-25$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 23-33$^{\circ}$C and 21-25$^{\circ}$C respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- Drain out the excess water from the fields of rainfed crops wherever heavy rainfall received.
- In view of rainfall forecast for the next five days take up top dressing of fertilizers in rainfed crops only after receipt of rainfall

**Cotton**

- To prevent sucking pests in cotton, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 60 days old crop.
- Incidence of sucking pests is noticed in Cotton. To control, spray Acetamiprid @ 0.2 g or Thiomethoxim 0.2 g or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of *Spodoptera* in Cotton. If noticed control it by spraying Thiodicarb @ 1.5 g per litre of water.

**Maize**

- Incidence of Fall army worm (*Spodoptera Frugiperda)* is noticed in Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g or Chlorantriniliprole @ 0.4 ml per liter of water into the whorl of the plant.

**Soybean**

- The incidence of Spodoptera is noticed. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 1 ml or Emamectin benzoate @ 0.4 g per liter of water.
- The incidence of Sucking pests, Jassids and White fly are noticed in Soybean. To control, spray Acephate @ 1.5 g per liter of water.

**Vegetables**

- If the incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml per liter of water

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**